# అభివృద్ధిని చూసి ఆదరించండి

- వారెంటీ లేని గ్యారెంటీ హామీలను నమ్మొద్దు
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్
- చందుర్తిలో పార్టీ శ్రేణులతో ఆత్మీయ సమ్మేళనం

చందుర్తి, అక్టోబర్ 20: 'తెలంగాణ రాక ముందు పరిస్థితులు ఎట్లా ఉండే.. ఇప్పుడు కేసీఆర్ నాయకత్వంలో ఎంత అభివృద్ధి జరిగిందో చూసి.. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను ఆదరించాలి' అని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. చందుర్తి మండల కేంద్రంలో శుక్రవారం పార్టీ శ్రేణులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వినోద్‌కుమార్ మాట్లాడుతూ, 2010లోనే చందుర్తి–మోతుకురావు రోడ్డు నిర్మాణం కోసం ఉద్యమం చేసిన పార్టీ బీఆర్ఎస్ అని స్పష్టం చేశారు. ఆనాటి నుంచి నేటివరకు ప్రజల కష్టాల్లో పాలుపంచుకుంటూ వస్తున్న ఏకైక పార్టీ తమదేనన్నారు. ఆరు గ్యారెంటీలంటూ కాంగ్రెస్ మోసం చేసేందుకు వస్తున్నదని, ఆ పార్టీ నాయకులను మళ్లీ నమ్మితే గోసపడుతామన్నారు. కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధిపై ప్రతి కార్యకర్తా ఇంటింటికీ వెళ్లి వివరించాలని కోరారు. వేములవాడ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విశ్రాంత చీఫ్ ఇంజినీర్ గోవిందరావు, ఎంపీపీ బైరగోని లావణ్య, రమేశ్, వైస్ ఎంపీపీ అబ్రహం, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, పీఏసీఎస్ చైర్మన్లు జలగం కిషన్ రావు, తిప్పని శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ బండ నర్సయ్యయాదవ్, సీనియర్ నాయకులు మరాఠి మల్లిక్, డప్పుల అశోక్, సంటి బాబురావు కోఆప్షన్ సభ్యుడు కమలాకర్, నాయకుడు బైరగోని రమేశ్, సర్పంచులు, లింగంపల్లి కరుణాకర్, దమ్మ ఆనంద్, రాపెల్లి గంగాధర్, ఆయిల్నేని కమలాకర్‌రావు, లింగంపల్లి సత్తయ్య, మ్యకల పరశురాములు, గట్టు లక్ష్మీనారాయణ, న్యాత విజయ, అట్టపెల్లి రమ్య, ఎంపీటీసీలు దారం కావ్య, పెగ్గర్ల రమేశ్‌రావు, మాదాసు వేణు, గ్రామశాఖ అధ్యక్షులు వెంకటేశం, అజయ్, లక్ష్మణ్, మోహన్, శంకర్, కరుణాకర్‌రావు పాల్గొన్నారు.


కార్యకర్తలకు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్, బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు

### మీ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటా: చల్మెడ

ప్రజలపై అక్రమంగా కేసులు పెట్టే నాయకుడు కావాలో..? మీ కష్టసుఖాల్లో పాలుపంచుకునే తన లాంటి నాయకుడు కావాలో..? ప్రజలే ఆలోచించాలని వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు విజ్ఞప్తి చేశారు. ప్రజా సేవచేయాలనే లక్ష్యంతో వచ్చిన తనను ఆశీర్వదించాలని, కారు గుర్తుకే ఓటేసి గెలిపించాలని కోరారు. గడపగడపకూ గులాబీ జెండా కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య అధ్యక్షతన జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి, రాఘవరెడ్డితో కలిసి ప్రచారం చేశారు. గ్యారెంటీ లేని హామీలతో వచ్చేవారిని నమ్మవద్దని, కేసీఆర్ నాయకత్వంలోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందని చెప్పారు. మ్యానిఫెస్టోలో ఉన్న పథకాలన్నీ అమలు చేసి చూపిస్తామని స్పష్టం చేశారు. కార్యకర్తలు తొమ్మిదిన్నర ఏండ్లల్లో జరిగిన అభివృద్ధిని ఇంటింటికెళ్లి వివరించాలన్నారు. అనంతరం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు.


చందుర్తి : ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన పార్టీ శ్రేణులు


చందుర్తి : వృద్ధురాలిని ఆప్యాయంగా పలుకరిస్తున్న చల్మెడ లక్ష్మీనరసింహారావు

# సంక్షేమ పథకాలే మా బలం

- ఎంపీపీ గంగం స్వరూపారాణి, జడ్పీటీసీ గట్ల మీనయ్య

రుద్రంగి, అక్టోబర్ 20: తెలంగాణలో సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలే తమ బలమని ఎంపీపీ గంగం స్వరూపారాణి, జడ్పీటీసీ గట్ల మీనయ్య పేర్కొన్నారు. వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహారావుకు మద్దతుగా సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఎంపీపీ గంగం స్వరూపారాణి, జడ్పీటీసీ గట్ల మీనయ్య శుక్రవారం రుద్రంగి మండల కేంద్రంలోని 3 వార్డులో జోరుగా ప్రచారం నిర్వహించారు. వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహారావుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చెర్మన్ కంటె రెడ్డి, జమీల బేగం, నాయకులు గంగం మహేశ్, దయ్యాల కమలాకర్, కేసీరెడ్డి, నర్సారెడ్డి, చెప్యాల గణేశ్, ఆనందం, బండారి నర్సయ్య, మరిగడ్డ సతీశ్, దాసరి గంగారాజం, కాదాసు లక్ష్మణ్, మంచె రమేశ్, తలారి నర్సయ్య, అకుల భూమక్క, దయ్యాల నారాయణ, పోగుల నర్సయ్య, ఉప్పులూటి గణేశ్, మారంపెల్లి రాజ్‌కుమార్, గొల్లెం నర్సింగ్, పాల నర్సయ్య, మరిగడ్డ నరేశ్, కర్ణవత్తుల దేవేందర్, గడ్డం మహేందర్, ఆకుల గంగాదర్, గంగారెడ్డి, అచ్యుత్, మల్లేశం, నాయకులు పాల్గొన్నారు.


రుద్రంగి : చల్మెడ లక్ష్మీ నరసింహారావుకు మద్దతుగా ప్రచారం చేస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ, సెస్ డైరెక్టర్, నాయకులు

### నమిలిగుండుపల్లిలో ఇంటింటా ప్రచారం

వేములవాడ రూరల్, అక్టోబర్ 20 : వేములవాడ రూరల్ మండలం నమిలిగుండుపల్లిలో బీఆర్ఎస్ మండలాధ్యాక్షుడు గొస్కుల రవి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచా రం నిర్వహించారు. రవి మాట్లాడుతూ, వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావును అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఏశ తిరుపతి, సర్పంచ్ లక్ష్మీ, ఉపసర్పంచ్ అంజయ్య, నాయకులు చెరుకు రవీందర్, మేక నరేశ్, ఎండీ రఫీ, నర్సయ్య, గంగయ్య, రమేశ్, వంశీరెడ్డి, నితిన్ రెడ్డి, మధు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌లో భారీ చేరికలు

కోనరావుపేట, అక్టోబర్ 20: కొలనూరు శ్రీ బీరప్ప కురమ సంఘం సభ్యులు కొలనూరు సింగిల్ విండో చైర్మన్ సంకినేని రామ్మోహన్‌రావు ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వేములవాడ ఎమ్మెల్యేగా చల్మెడ లక్ష్మీనర్సింహారావును భారీ మెజార్టీతో గెలిపించేందుకు తమ వంతుగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు న్యాలకొండ రాఘవ రెడ్డి, తాళ్లపల్లి సతీశ్‌గౌడ్, జలగం రవీందర్‌రావు, రంగు రాములు గౌడ్, బుర్ర పవన్ గౌడ్, మామిండ్ల అంజయ్య, వీరవేని మహేశ్ పాల్గొన్నారు.


వేములవాడ రూరల్ : నమిలిగుండుపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గొస్కుల రవి


కోనరావుపేట : వేములవాడ పట్టణంలో చల్మెడ లక్ష్మీనరసింహారావు సమక్షంలో చేరిన కొలనూరు కురుమ బీరప్ప సంఘం సభ్యులు

# వ్యవసాయంలో నూతన సాంకేతిక పద్ధతులను అవలంబించాలి

- జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ కే మదన్ మోహన్

చందుర్తి అక్టోబర్ 20: వ్యవసాయంలో వస్తున్న నూతన సాంకేతిక పద్ధతులు విధానాలను అందిపుచ్చుకోవాలని జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ కే మదన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ వారి ఆధ్వర్యంలో వ్యవసాయ గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా బాబూ జగ్జీవన్‌రామ్ వ్యవసాయ కళాశాల, జిల్లెల విద్యార్థులు రైతు వేదిక చందుర్తి మండలం మూడపల్లిలో రైతు వేదికలో రైతు సదస్సు, వ్యవసాయ ప్రదర్శనతోపాటు యాసంగి పంటల ప్రణాళిక మీద రైతులతో శాస్త్రవేత్తల చర్చాగోష్టి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాబోయే యాసంగిలో రైతులందరూ ఆరుతడి పంటల సాగు చేపట్టాలని కోరారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన బాబూ జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ రైతులందరూ మారుతున్న వాతావరణానికి అనుగుణంగా పంటల సరళిని మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ కోఆర్డినేటర్ డా కే మదన్ మోహన్ రెడ్డి, శాస్త్రవేత్త డా రాజేంద్రప్రసాద్, వ్యవసాయ పరిశోధన స్థానం, శాస్త్రవేత్తలు ఉషారాణి, పీ మధూకర్ రావు, వ్యవసాయ కళాశాల, బాబూ జగ్జీవన్ రావు వ్యవసాయ కళాశాల, సిరిసిల్ల అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రియదర్శిని, భవ్య శ్రీ, సతీశ్, వ్యవసాయ విస్తరణాధికారులు,రమ్య, దీపిక, రాజు, సందీప్, యోగేశ్, విజయ్, విద్యార్థినులు నేహా, ఆకాంక్ష, పద్మ, నవ్యశ్రీ రైతులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

కావలెను

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501-All

CHANGE OF NAME

★I, MITTAPELLI THIRUPATHI, S/o. Malla Reddy, R/o. 5-2, Pathipaka, Dharmaram, Peddapalli, TS. Changed My Name as MITTAPELLI THIRUPATHI REDDY, S/o. Malla Reddy.
NT-320790

CHANGE OF NAME

I, AMBALA SANTHOSHA (New Name), previously called A. SANTOSHINI (Old Name), and resident of H.No. 2-186, Godisala Village, V Saidapur Mandal, Karimnagar Dist.- 505 468, Telangana State, India and solemnly declare.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194